
## అడల్ట్స్ ఓన్లీ!



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!



హోటల్ రూంలో పడుకున్న దినేష్ అసహనంగా కదిలాడు. పక్క మంచం మీద పడుకున్న శ్రీరాం శాంతంగా పుస్తకం చదువుకుంటున్నాడు.

దినేష్, శ్రీరాం ఇద్దరూ సేల్స్ రిప్రజెంటేటివ్స్ మాత్రమే కాకుండా క్లాస్‌మేట్స్ కూడా. కంపెనీ వారికిచ్చేడబ్బులో కొంత మిగుల్చుకోవడానికి ఇద్దరు కలసి ఒకే రూం తీసుకోవడం టూరింగ్ జాబ్స్‌లో పనిచేసే వాళ్లకు అలవాటైన విషయమే.

తనకు నిద్ర పట్టక చిరాగ్గా వుంటే స్నేహితుడు హాయిగా పుస్తకం చదువుకోవడం దినేష్‌కి కోపం తెప్పించింది.

''ఈ ఎయిడ్స్ అన్నది రాకపోయినా బాగుండేది''

శ్రీరాం తప్పనిసరై పుస్తకం మూస్తూ ''నీకు ఎయిడ్స్ వచ్చిందా? ఎప్పుడు?'' అన్నాడు.

దినేష్ మరింత కోపంగా ''ఎయిడ్స్ నాకు రాలేదు. నీకూ రాలేదు. భూమ్మీదకు వచ్చింది''

''అయితే నీకేమిటి నష్టం?''

''అంత సుఖంగా ఎలా పడుకున్నావో, అంత నిబ్బరంగా ఎలా మాట్లాడుతున్నావో నాకు తెలియడంలేదు. పాతిక సంవత్సరాల పరువంలో ఇలా ఒంటరిగా పడుకోవడంకన్నా నరకం వుండదు. చూసేవాళ్లకు సేల్స్ ఉద్యోగం బావుంటుంది. హాయిగా అన్ని ఊళ్లు తిరగచ్చనిపిస్తుంది. ఈ కష్టం వాళ్లకేం తెలుస్తుంది?''

''ఈ కష్టం ఈ రోజే వచ్చిందా? నాలుగేళ్లుగా ఈ ఉద్యోగంలో వున్నాం. పెళ్లి జరిగి రెండేళ్లయింది. ఇంకో ఉద్యోగం రాకనే ఇందులో చేరాం. ఇందులోనే ఆనందం వెతుక్కోవాలి. శని, ఆదివారాలు ఇంట్లో వుంటాం. రాత్రిళ్లు హాయిగా గడుపుతాం. ఇంక కష్టమేమిటి?''

దినేష్ ఇబ్బందిగా కదిలాడు. తను మగవాడయినప్పటికీ శ్రీరాం మగవాడయినప్పటికీ అతనికి తన మనస్సులో విషయం చెప్పడం కష్టమయింది.

''వారానికి రెండుసార్లు సరిపోతే ఫర్వాలేదు. రోజూ కావాల్సివస్తే''

''నీ సమస్య అర్థమయింది. కోరిక లెవెల్ హార్మోన్ల మీద ఆధారపడి వుంటుంది''

''నాకు సైన్స్ పాఠాలు చెప్పకు'' దినేష్ కోపంగా అన్నాడు.

''చెప్పనులే. ఇంతకీ ఈ సమస్య ఈ రోజుది కాదుగా. ఇన్నాళ్లూ ఏం చేసావు?''

# ఆనకట్ట

**-పాలంకి.ఎస్.**

దినేష్ చెప్పడానికి కొంతసేపు సిగ్గుపడ్డాడు. విషయం తనకి మాత్రమే కాదు తన అర్ధాంగికీ సంబంధించింది. మెల్లగా మనస్సు కూడదీసుకుని చెప్పాడు.

''ఎప్పుడూ తననీ నాతో టూర్లకి తీసుకొచ్చేవాడ్ని. ఇప్పుడు తను జాబ్‌లో చేరింది. నాతో తిరగడం, హోటల్ రూంలో పగలంతా ఒంటరిగా వుండడం తనవల్ల కాదుట. నేను టూర్లలో తిరిగితే ఇంట్లో ఒక్కర్తీ ఉండడం బోరుట. అందుకే జాబ్‌లో చేరింది. నువ్వు ఆలోచించి చెప్పు శ్రీరాం. మనవాళ్లేమన్నారు. శయనేషు రంభా అన్నారు. తన డ్యూటీ తను చెయ్యకపోతే నేనే పడుండాలా? నా సుఖం నేను చేసుకుంటా. శరీరం ఆవేశంతో వేడెక్కిపోతుంటే నోరు మూసుకుని బాధపడడం నావల్లకాదు''

''చూసుకో. దానికింత ఆలోచన దేనికి?'' అన్నాడు శ్రీరాం.

''నాకేం ఆలోచన లేదు. నా భార్యకి నేనంటే ఖాతరు లేకపోతే నేనెందుకు ఊరుకుంటాను? ఈ ప్రపంచంలో తనొక్కర్తే ఆడదా? అర్ధరూపాయి పడేస్తే ఆడది దొరుకుతుంది''

శ్రీరాం తన మనస్సులో కోపం మాటల్లోకి రానివ్వకుండా ''ప్రయత్నించు. ఇక్కడ చిరాగ్గా పడుకోవడం దేనికి? అడిగితే హోటల్‌వాళ్లే ఏర్పాటు చేస్తారు'' అన్నాడు.

''ఎయిడ్స్ వస్తే...''

''శ్రీరాం నవ్వు ఆపుకున్నాడు ''ఎయిడ్స్ రాకపోతే ఫర్వాలేదా?''

దినేష్ జవాబు చెప్పలేదు. శ్రీరాం రెట్టించలేదు. కాసేపయ్యాక దినేష్ ''వ్యభిచారం పాపంకదా?'' అన్నాడు.

''అయితే ప్రయత్నించకు''

''మరి నా ఒళ్లు వేడెక్కిపోతోంది. నిద్ర రావడంలేదు''

శ్రీరాం సాలోచనగా ''కథ చెప్పనా?'' అన్నాడు.


''కథలు చెప్పి పడుకోబెట్టడానికి నేనే పాపాయినా?'' అన్నాడు దినేష్ కోపంగా.

''పిల్లల కథ కాదు. అడల్ట్స్ ఓన్లీ కథ చెప్తాను''

''కథ తరువాత నాకు ఆవేశం పెరిగితే నిన్నే రేప్ చేస్తాను''

శ్రీరాం నవ్వి ''అలాగే చేద్దువుగాని. ముందు కథ విను'' అన్నాడు.

★★★



A కార్టూన్

రోజా నిద్రలేచి టైం చూసేసరికి సాయంత్రం అయిదయింది. అందరికీ పగలు డ్యూటీ, రాత్రి నిద్ర. అయితే తనకు అంతా వ్యతిరేకం అనుకుంటూ ఆమె మెల్లగా మంచంమీద నుంచి లేచింది.

నగరంలో పేరుమోసిన సెక్స్‌వర్కర్ రోజా. తన డ్యూటీ తను చేసి సంపాదిస్తున్నానే రోజాకి వేశ్య, కాల్‌గలర్, ప్రాస్టిట్యూట్ వంటి మాటలు కోపాన్ని తెప్పిస్తాయి. అందంలో మగవారిని ఆకట్టుకోవడంలో అందరికన్నా ముందుండే రోజా తనకి ఇష్టంలేని క్లయింట్లని తన ఇంటికి రానివ్వదు. ఈ రోజు వచ్చేది ఎవరా అని ఆమె తన ఎలక్ట్రానిక్ డైరీ చూసుకుంది. ఆమె పెదవులపై చిరునవ్వు కదలాడింది. అందరికన్నా విలువైన క్లయింట్ వినోద్. రోజా వినోద్ కోసం అన్ని ఏర్పాట్లు చేసింది.

రాత్రి తొమ్మిది గంటలకు కాలింగ్‌బెల్ మోగింది. రోజా తలుపు తీసింది. నలభై ఏళ్ల వినోద్ లోపలకు అడుగుపెట్టాడు. రోజా అతని చుట్టూ చేతులు వేసి ''ఈరోజు చాలా అందంగా వున్నారు. బ్రౌన్‌పాంట్ మీద చెక్స్‌షర్టు మీకు బాగా సూటయింది. పెర్‌ఫ్యూమ్ కొత్తగా వున్నట్టుంది. ఎక్కడ కొన్నారు?'' అంది.

''ఈమధ్యనే స్విట్జర్లాండ్‌కి మా కంపెనీ నన్ను పంపించింది''

వినోద్‌ని లోపలకు తీసుకువెళ్లి బెడ్రూంలో టీవీ ఆన్‌చేసి అతనికి డ్రింక్ ఇచ్చింది. వినోద్ ఒక చేత్తో డ్రింక్ తాగుతూ రెండో చేత్తో ఆమె నైటీ లాగేసాడు.

లోపల ఎర్రటి చెమ్కీబిళ్లలు కుట్టిన గులాబీరంగు స్విమ్ సూట్‌లో రోజా సోయగాలు మెరిసిపోతున్నాయి. సుమారు పాతిక వేల రూపాయలు పెట్టికొన్న ఆ స్విమ్ సూట్ అతి ముఖ్యమైన క్లయింట్స్ కోసమే రోజా వేసుకుంటుంది.

రోజా టీవీ ఆపేసింది. గదిలో రొటేటింగ్ లైట్ ఆన్ చేసింది. గదిలో రంగులు మారుతుంటే రోజా శరీరమూ, ఆమె స్విమ్ సూట్ రంగులు మారుతూ వినోద్‌ని రెచ్చగొట్టాయి.

అతను గ్లాసు పక్కనపడేసి ఆమెమీద చెయ్యి వేసాడు.

★★★

''ఇక ఆపెయ్'' అని అరిచాడు దినేష్.

''అసలే నేను నిద్రపట్టక ఏడుస్తుంటే నాకు పోర్నోగ్రాఫిక్ కథ చెప్తావా? నీ ఊహాసుందరికో నమస్కారం. నీకో నమస్కారం. పాతికవేల రూపాయల స్విమ్ సూటా? జీవితకాలం మొత్తం మా ఆవిడకు నేను పాతికవేల రూపాయల బట్టలు కొనలేను''

''కథ చెప్పనియ్. రామాయణంలో పిడకలవేటలా స్విమ్ సూట్ ఖరీదెందుకు?''

''నీ కథ నాకొద్దు. మీ రోజా వినోద్‌ల శృంగారం నువ్వు వర్ణించద్దు. నేను వినను. అవునింతకీ రోజా రేటెంత?''

''దినేష్ మళ్లీ పిడకలవేట వద్దు. పాతికవేల స్విమ్‌సూట్ వేసుకునే సెక్స్ వర్కర్ నీకు పావలాకి దొరకదు''

''పిడకల వేటతోటే మనస్సు ఆపుకుంటున్నాను. కేవలం నీ శృంగారాయణం వింటే మనస్సు వేడికి కరిగిపోతుంది. కథ ఆపెయ్''

''అసలు కథ ఇప్పుడే మొదలవుతుంది. నోరు మూసుకుని విను''

★★★

రోజా మీద చెయ్యివేసిన వెంటనే వినోద్‌లో ఆవేశం

## A జోక్స్

**అవకాశం**

**పెళ్లయిన ఆరు మాసాలకే తన భార్య పండంటి బిడ్డని కనడంతో ఆ భర్త డాక్టరుని ఇలా అడిగాడు– ''వైద్యపరంగా ఇలా జరగడానికి అవకాశం వుందంటారా డాక్టర్?''**

**''కొందరిలో అలా జరిగే అవకాశం వుంది. అదీ తొలి కాన్పులో మాత్రమేలెండి'' చెప్పాడు డాక్టర్.**

–తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

★★★

**బరువు**

**''అమ్మాయ్ మా వాడు నీకు నచ్చాడా?'' పెళ్లిచూపుల్లో అడిగింది పెళ్లికొడుకు తల్లి.**

**''కాస్త భారీ శరీరమండీ'' మొహమాటంగా అంది పెళ్లి కూతురు.**

**''వాడి శరీరాన్ని వాడే మోసుకుంటాడు కదమ్మా?''**

**''అవుననుకోండి. కానీ అప్పుడప్పుడూ నేను కూడా మోయాలి కదాండీ'' సిగ్గుపడుతూ చెప్పింది పెళ్లికూతురు.**

–సునాద్ (ర్యాలి)

ఉవ్వెత్తున కడలి కెరటంలా పొంగింది. రోజా అతని చేతిలో బొంగరంలా తిరిగిపోయింది. ఆమె రెండుక్షణాలలో లేచి ''ఇప్పుడే వస్తాను'' అంది. ఆమె పక్క గదిలోకి వెళుతుండగా ఆమె బాబ్డ్ హెయిర్‌నీ, పెదాలరంగునీ, బుగ్గల గులాబీని ఆమె స్విమ్‌సూట్‌నీ చూస్తూ ఆమె రూపాన్ని తల్చుకుంటూ వుండిపోయాడు వినోద్.

ఆలోచనల్లో మునిగిపోయిన అతనికి ఎవరో వెన్ను మీద కొట్టినట్టనిపించింది. అతను తల తిప్పి చూసాడు. కొట్టినట్లనిపించడంకాదు నిజంగానే ఒక స్త్రీ అతడ్ని కర్రతో కొట్టింది. పొడుగాటి జడ, తలనిండా పువ్వులు, పసుపు రాసుకున్న ముఖంపై ఎర్రటి కుంకుమ బొట్టు, ఆకుపచ్చ పట్టుచీర, ఎర్రటి పొడుగు చేతుల జాకెట్టు, చేతులనిండా గాజులు, కాళ్లకి పసుపు. మాతృత్వం రూపు కట్టినట్టున్న వేషంతో రోజా వినోద్‌ని నడ్డిమీద చిన్న దెబ్బ వేసింది.

వినోద్ తల ఊపాడు.

**లోపల ఎర్రటి చెమ్కీ బిళ్లలు కుట్టిన గులాబీరంగు స్విమ్ సూట్‌లో రోజా సోయగాలు మెరిసిపోతున్నాయి. సుమారు పాతిక వేల రూపాయలు పెట్టికొన్న ఆ స్విమ్ సూట్ అతి ముఖ్యమైన క్లయింట్స్ కోసమే రోజా వేసుకుంటుంది. రోజా టీవీ ఆపేసింది. గదిలో రొటేటింగ్ లైట్ ఆన్ చేసింది. గదిలో రంగులు మారుతుంటే రోజా శరీరమూ, ఆమె స్విమ్ సూట్ రంగులు మారుతూ వినోద్‌ని రెచ్చగొట్టాయి. అతను గ్లాసు పక్కనపడేసి ఆమెమీద చెయ్యి వేసాడు.**

రోజా లోపలకు వెళ్లి మళ్లీ డ్రెస్ మార్చుకుని వచ్చింది. చెమ్కీ బిళ్లల స్విమ్‌సూట్‌కానీ, రోజా రాసుకున్న పెర్‌ఫ్యూమ్‌గానీ, టీవీలో వస్తున్న బ్లూమూవీగానీ మగవారిని రెచ్చగొట్టడంలో నంబర్‌వన్‌గా పేరు తెచ్చుకున్న రోజా చాతుర్యంగానీ వినోద్‌లో ఏ చలనమూ కదిలించలేదు.

అర్ధరాత్రి పన్నెం డు గంటలు కొట్టిం ది. వినోద్ పర్సు తీసి రోజాకి డబ్బి చ్చాడు.

రోజా ''థాం క్స్'' అంటూడబ్బు తీసుకుంది.

ఇంటి బయ టకు వచ్చిన వినోద్‌ని చూసి అతని కారు డ్రైవర్ కారు తలుపు తీసాడు.

వెళ్లిపోతున్న కారును చూస్తూ రోజా ''విచిత్రమైన వ్యక్తి. ప్రతినెలా ఇదే నాటకం. తన డ్రెస్సులు మారతాయంతే'' అనుకుంది.

★★★

''ఏమిటి కథ అయిపోయిందా?'' అన్నాడు దినేష్.

శ్రీరాం తల ఊపాడు.

''మీ హీరోయి న్ రోజాకి వచ్చిన అనుమా నమే నా కూ వస్తోంది. వినోద్ విచిత్రమైన వ్యక్తి. అతని ప్రవర్తన నాకు అర్థం కావడంలేదు''

''విచిత్రమైన వ్యక్తి కాబట్టే అతని గురించి కథ చెప్పాను. మామూలుగా అందరిలా నీ భాషలో చెప్పాలంటే అర్ధరూపాయి పడేసి ఆడదాని దగ్గర శరీర సుఖం కొనుక్కున్నాడంటే కథేముంది''

''శ్రీరాం! అర్ధరూపాయి ఆడది అని నన్ను ఎగతాళి చేయకు. నా బాధ అర్థం చేసుకో''

''నీ బాధ తెలిసింది కాబట్టే కథ. నీకు వేశ్య దగ్గరకు వెళ్లాలన్న కోరిక వుంది. వెళ్లడం తప్పన్న ధర్మబుద్ధీ, పాపభీతి వున్నాయి. అందుకే ఈ సంఘర్షణ. కోరికకూ, పాప భయానికీ మధ్య యుద్ధంలో కోరికే జయిస్తుందేమో''

దినేష్ మాట్లాడబోయాడు. శ్రీరాం అతన్ని వారిస్తూ ''మనస్సు చంచలమైనది. అసలు ప్రకృతిలోనే మగవారి మనస్సు బహు భార్యాత్వాన్ని వాంఛిస్తుందంటారు. అటువంటి మనస్సుని బుద్ధితో అదుపు చేయాలి. మనస్సుపై బుద్ధి నెగ్గుతూ వుండడానికే నా హీరో వినోద్ ప్రయత్నం.''

''నాకు అర్థం కాలేదు''

''నీకు చిన్నప్పుడు నీతి గురించి ముందుగా ఎవరు చెప్పారు? నీ తల్లిగారు. కన్నతల్లులు ఉగ్గుపాలతోపాటు మంచి గుణాలు రంగరించి పోస్తారు. తప్పు చెయ్యద్దంటారు. మనం ఆ బోధనలు మర్చిపోయి తప్పు మార్గంలో వెడితే తల్లులు ఎప్పటి కప్పుడు మంచిదారి చూపిస్తారు. పెద్దవాళ్లమయ్యాక తప్పుదారిలో వెడితే చెప్పేదెవరు? మనకి మనమే చెప్పుకోవాలి. తల్లి చెప్తే బావుంటుంది. మనస్సులో తల్లి చెప్తున్నట్లుగా ఊహించుకోవడం ఒక పద్ధతి. వినోద్‌ది రెండో పద్ధతి.''

దినేష్‌కి విషయం అర్థం కాసాగింది.

''వ్యభిచరించాలన్న కోరికా, వ్యభిచారం పాపమన్న నమ్మకమూ వినోద్‌ని రెండువైపులా లాగినప్పుడు అతను ఒక చిన్ననాటకం రోజా సహాయంతో ఆడుకుని ఊబిలో పడకుండా బయటపడడం నేర్చుకున్నాడు. రోజా కన్నతల్లి వేషంలో వచ్చి అతన్ని మందలిస్తుంది. అంతేకాదు పరస్త్రీలో తల్లిని చూడాలని గుర్తు చేసింది. తన మనస్సులోని సంఘర్షణలో బుద్ధి గెలవడానికి వినోద్ ఎన్నుకున్న మార్గమిది''

''ఆ మార్గం నాకు పని చేస్తుందా?''

''ఎవరికి ఏ మార్గం పనిచేస్తుందో వాళ్లే నిర్ణయించుకోవాలి. అందరిలోనూ అన్నిర కాల కోరికలూ నదీ ప్రవాహంలా అంతర్లీనంగా సాగుతూనే వుంటాయి. చెడు కోరికలకు ఆనకట్టవేసి మంచి కోరికలను మాత్రమే ఆచరణదాకా రానివ్వడం మన ధర్మం. ఆ ధర్మంవల్ల మనకే మంచిది. ఒకనాటి సుఖంబొక ఏటి దుఃఖమని శ్రీనాథుడు కాబోలు వ్యభిచారం గురించి అన్నాడు''

దినేష్ మనస్సుకు స్వాంతన కలిగింది. ఆశ్చర్యంగా ఎప్పుడో శరీరంలో వేడి దిగిపోయినట్లనిపించింది.

★



## బ్లాక్ బ్యూటీ

**అనూ అగర్వాల్ - ఈ మధ్య కంటికి నచ్చిన మగాడిని వదలకుండా, తను సుఖపడుతూ అతడిని సుఖపెడుతోందట. అన్నట్టు ఆమె మగాడిని బెడ్‌వరకూ తీసుకెళ్లాలంటే ఏం చేస్తుందో తెలుసా? - ఆమె ముంబాయిలోని ఏదో ఫైవ్ స్టార్ హోటల్‌లో సూట్ బుక్‌చేసుకుంటుంది. ఆ సూట్‌కి వచ్చిన మగాడిని పార్టీ పేరుతో ఆహ్వానిస్తుంది. పార్టీ మొదలయ్యాక పొరపాటున జరిగినట్టు డ్రింక్‌నో, ప్లేట్‌లోని తిండో తన వంటిమీద పడేలా చేసుకుంటుంది. ఆ తర్వాత మగాడికేసి హెల్ప్‌లెస్‌గా చూసి ''ప్లీజ్ హెల్ప్ మి'' అంటుంది. మగాడి చేతులు అందమైన ఆడదాని శరీరంమీద పడ్డాక ఊరుకుంటాయా?!... దానికి ఆమె సహకారం తోడైతే ?!... ఇదేదో 'అడల్ట్స్ ఓన్లీ' కథకు చక్కటి థీమ్‌లా వుంటుంది కదూ! అదండీ అనూ అగర్వాల్ రసావిష్కరణ ఆచరించే ఉపాయం.**

**-జె.వి.బాబు**